# నిష్కామయోగి పులుగుర్త వేంకటరమారావు కవి

గుండుసూది ఎరువిచ్చి గునపం దానం చేసినంత ప్రచారం చేసుకుంటున్న ఈ రోజుల్లో విద్యాలయాలు అభివృద్ధికి వందల ఎకరాల భూమి, విలువైన సంపద అవలీలగా దానం చేసిన వ్యక్తులున్నారంటే ఈ తరం వారు అంత గమ్మున నమ్మరు. మన కళ్ళ ముందర ఉన్న పి.ఆర్. కాలేజీకి, పట్టణంలోని అనేక ధార్మిక సంస్థలకి పిఠాపురం మహారాజావారు కొన్ని వందల ఎకరాలు ఇచ్చిన విషయం మనకు తెలుసు. అలాగే తాను విద్యావంతుడు కాకపోయినా విద్యా విలువ తెలిసిన మనిషి కనక మల్లాడి సత్యలింగం నాయకర్ కొన్ని వందల ఎకరాలు విద్యాలయాలకు దానం చేసిన విషయం మనకు తెలుసు. అంతస్థాయి లేకపోయినా, అంతటి అంతస్తు లేకపోయినా అంతటి అంత:కరణతో తనకున్న యావత్తు ఆస్తిని ప్రజలకోసం వెచ్చించి మరుగునపడ్డ మహామనిషి గురించి నాలుగు మంచి విషయాలు తెలుసుకుందాం. చాలాకాలం క్రితంచదివిన "ఇనదీగల్లీ" కథ ఈ సందర్భంగా గుర్తుకువస్తోంది. మీకెవరికీ తెలియదనికాదు, మీరెవరూ చదవలేదనీకాదు. కేవలం మళ్ళీ మననం చేసుకోవడం కోసమే ఆ కథని సంక్షిప్తంగా చెబుతా. ఒక పోలీస్ కానిస్టేబుల్ ఓ అనాధ అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకుంటాడు. వారి ప్రేమ ఫలితంగా వారికి ముచ్చటైన బాబు కలిగాడు. అకస్మాత్తుగా జరిగిన ఓ ప్రమాదంలో పోలీస్‌కానిస్టేబుల్ మరణిస్తాడు. అతని భార్య, పిల్లవాడు,. అనాదరణకు గురవుతారు. మరిది భార్య పిల్లాడులేకుంటే ఉన్న కొదిపాటి ఆస్తి తమదే అయ్యేదికదా అని ఆమెతోటి కోడలు రాచిరంపాన పెడుతూ ఉంటుంది. పాపం వేరే పనికూడాలేని ఆవిడ బిడ్డని ఇంటివద్దనే ఉంచి దగ్గరలోని ఇటికల ప్యాక్టరీలో పనిచేసుకుంటూ ,బిడ్డనిపోషించుకుంటూ ఉంటుంది. ఆపిల్లవాడు ఆస్తికి వారసుడవుతాడు కనుక వాడులేకుంటే ఆస్తి తమకే దక్కుతుందనే దుర్బుద్ధితో ఆపిల్లవాడి పెద్దమ్మ, తల్లి పనికి వెళ్ళగా చూసి మరగకాచిన నీళ్ళు ఆపసివాడిమీద కుమ్మరిస్తుంది. మధ్యాహ్న వేళ భోజనానికి వచ్చిన ఆమాయక తల్లి బిడ్డ కదలడం లేదని, పలకటంలేదని ఆదుర్దాతో వైద్యుని దగ్గరకు వెళ్ళి కొడుకు మరణించాడని విషయం తెలిసి ఖిన్నురాలవుతుంది. ఏమిచేయాల్లో ఎవరిని నమ్మాలో తెలియని అయోమయంలో మండుటెండల్లో విగత జీవుడయిన బిడ్డను భుజానకెత్తుకొని నడుస్తూ ఉంటుంది. ఆ దారిని పోయే ి బండి అతను ఆ అమ్మాయిని బండి ఎక్కమని అడు ాడు. జవాబివ్వక శూన్యంలోకి చూస్తూ నడుస్తున్న ఆమెను ఆపి బండి ఎక్కమని మళ్ళీ అడుగుతాడు. తన దగ్గర డబ్బు లేదంటుందామె. ఫర్వాలేదు నేను ఎటూ వెళుతున్నాగా బండి ఎక్కమని ఆమెను ఒప్పించి నిర్జీవుడయిన ఆమె బిడ్డను చూసి ఆమె ద్వారా ఆమె కథంతా విని ఈ లోకంలో ఎక్కడ చూసినా అన్యాయం, అక్రమం పెరిగిపోయింది. దోపిడీలు, హత్యలు అనేక ఘాతుకాలు అనేకంగా జరుగుతున్నాయి. ఇన్ని అకృత్యాలు జరుగుతున్నా ప్రళయం వచ్చి సమస్త మానవాళి ముంచెత్తి కలవటంలేదంటే మనకి తెలీని మంచి, మనం చూడని మంచిమనుషులు ఎందరో ఉండి ఉంటారమ్మా. ఆ మంచిని చూడటంకోసం, వెతకడం కోసం మనం బతికే ఉండాలి. నాకు ముగ్గురు కూతుర్లు. నువ్వు నాలుగో కూతురువనుకుంటా. మా ఇంటికి రా తల్లీ. అని ఆ అమ్మాయిని తన ఇంటికి తీసుకువెడతాడు. ఎంతో చక్కటి జీవిత సత్యాన్ని ఆవిష్కరింపజేసాడు కదూ! ఉన్న చిక్కల్లా ఏమిటంటే మనకందరికీ మంచి అంటే ఏమిటో తెలుసు. మంచిగా ఉండటం ఎలాగో తెలుసు అయినా అలా ఉండలేని ఏదో బలహీనత. అందుకే సజ్జన సాంగత్యంలో



సన్మాల సభలు నిర్వహించడం గ్రంథాలయం నిర్వహించడంలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆ ప్రాంతానికి సారస్వత వికాసము కలిగించారు. ఊరికి ఉపయోగ కరమైన అనేక కార్యక్రమాలు ఈ మిత్ర ద్వయం సమిష్టిగా నిర్వహించేవరుట.

1934 ప్రాంతంలో ఒక విద్వత్‌కవి కోలంక వచ్చి అష్టాంవధానం ప్రదర్శించేరుట. ఆ అవధానమును చూసిన మునసబుగారు తన మిత్రుడయిన రామారావుని ప్రోత్సహించి మరునాడే అష్టావధానాన్ని ఆయనచే చేయించారుట. అది మొదలు ఆయన అనేక అష్టావధానాలు చేసారుట. ఎవరివద్ద ప్రత్యేకించి శిక్షణ పొందకపోయిన కేవలం ఆయన విద్వత్తు సాహిత్యానురక్తి వలననే స్వయంగా నేర్చుకొని అవధానాలుచేసారు. వారు చేసిన ద్విగుణీకృత అష్టావధానం మొట్టమొదట ద్విగుణీకృత అష్టావధానంగా చరిత్రలో శాశ్వత స్థానాన్ని సంపాదించుకొన్నది. శతావధానాలు చేస్తూ విరామ సమయంలో మరో రెండు అష్టావధానాలు కూడా ఏక 'కాలంలో నిర్వహించేవారుట. ఆరోజులలో విజయనగరంలో భారతీ తీర్థ రీసర్చ్ యూనివర్సిటీగా పేరుగాంచింది. రాజా విక్రమ దేవవర్మ ఈ భారతీ తీర్థకు అధ్యక్షుడు. ఈ ఆంధ్రభారతీ తీర్థ శ్రీ రామారావుగారికి 'కవి భూషణ' బిరుదునిచ్చి సత్కరించింది. రామారావు పూర్వ సాహిత్యం పై సాధికారంగా ప్రసంగించేవారని కావ్యాలలోని పద్యాలను గంభీరంగా, ఒడుపుగా ఆలకించేవారని ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి ప్రశంసించారు. పల్లెటూరు అను హాస్యరచన, భీష్మయుద్ధం పేరిట అంవశయు, శ్రీకృష్ణ శతకం, సత్యనారాయణ శతకం 1931 కన్నా ముందుగానే రచించి 'కవిలంక'అను పేరు పొందారు. అష్టదిగ్గజాలలో మిగిలిపోయిన ఒక దిగ్గజంగా విశ్వనాధ సత్యనారాయణ గారి చేత ప్రశంసించబడ్డాడు. అప్పటి ఆస్థాన కవి శ్రీ పాద కృష్ణమూర్తిగారి నుండి 'మహాకవి' బిరుదును పొందారు భగవద్గీత 18 అధ్యాయాలను 60 సంవత్సరాల వయస్సులోకూడా కంఠతా పట్టగలిగిన మహా మేధావి ఆయన.

కవిగా ఆయన వ్యక్తిత్వం ఒక ఎత్తు అయితే సామాజిక సేవకునికిగా ఆయన మహోన్నత వ్యక్తిత్వం ఎన్నదగిందని ఆయనను ఎరిగున్న ఎందరో కీర్తిస్తారు. రామచంద్రపురంలో కృత్తివెంటి పేరయ్య జాతీయ పాఠశాలలో తెలుగు పండితుడుగా పనిచేస్తూ తనుపుట్టిన ఊరిలో స్కూలు లేకపోవడం వలన ఎంతో మంది విద్యాభ్యాసం చేయలేక పోతున్నారని తాను చేస్తున్న ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి కోలంకలో స్కూల్ ఏర్పడటానికి నడుం బిగించారు. వారి ధర్మ పత్ని శ్రీమతి సుబ్బాయమ్మగారు కులమత విచక్షణ చూపకుండా ఎంతో మంది విద్యార్థులకి తన ఇంట వండి వడ్డించేవారట. శ్రీరామారావుగారు సత్కార్యాలు, దాన ధర్మాలు వెయ్యికి మిక్కిలిగా చేసి ఉన్న ఆస్తిని అంతా హరించివేశారట. అటువంటి స్థితిలో కూడా తనకున్న కొద్ది పాటి భూమిని కూడా స్కూల్‌ను ఏర్పరచడానికి దానం చేసి స్కూల్ నిర్మాణం కోసం చందాలకై ఊరూరా తిరిగేవారుట. ఆయన పట్ల గౌరవం ఆయన వాక్పటిమకు, గంభీర ఉపన్యాసాలకు ఆకర్షితులై అనేక మంది విరాళాలు ఇచ్చేవారుట. అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో లోకల్ బోర్డు మంత్రిగా ఉన్న కల్లూరి చంద్రమౌళిగారిని కోలంక రావించి వారి మీద ఆశువుగా పద్యాలు చదివారుట. కల్లూరి చంద్రమౌళిగారు ఆనందం పట్టలేక కానుకగా పులగుర్త వెంకటరామారావు ఉన్నత పాఠశాల పేరుమీద ముప్పదివేల రూపాయల గ్రాంటునిచ్చి స్కూల్‌కు గుర్తింపు నిచ్చారుట. ఇలా తన జీవితమంతా ఇతర కవులను, కళాకారులను సత్కరించడానికి, ఊరికి ఉపయోగకర

అడుగుతాడు. తన దగ్గర డబ్బు లేదంటుందామె. ఫర్వాలేదు నేను ఎటూ వెళుతున్నాగా బండి ఎక్కమని ఆమెను ఒప్పించి నిర్జీవుడయిన ఆమె బిడ్డను చూసి ఆమె ద్వారా ఆమె కథంతా విని ఈ లోకంలో ఎక్కడ చూసినా అన్యాయం, అక్రమం పెరిగిపోయింది. దోపిడీలు, హత్యలు అనేక ఘాతుకాలు అనేకంగా జరుగుతున్నాయి. ఇన్ని అకృత్యాలు జరుగుతున్నా ప్రళయం వచ్చి సమస్త మానవాళి ముంచెత్తి కలవటంలేదంటే మనకి తెలీని మంచి, మనం చూడని మంచిమనుషులు ఎందరో ఉండి ఉంటారమ్మా. ఆ మంచిని చూడటంకోసం, వెతకడం కోసం మనం బతికే ఉండాలి. నాకు ముగ్గురు కూతుర్లు. నువ్వు నాలుగో కూతురువనుకుంటా. మా ఇంటికి రా తల్లీ. అని ఆ అమ్మాయిని తన ఇంటికి తీసుకువెడతాడు. ఎంతో చక్కటి జీవిత సత్యాన్ని ఆవిష్కరింపజేసాడు కదూ! ఉన్న చిక్కల్లా ఏమిటంటే మనకందరికీ మంచి అంటే ఏమిటో తెలుసు. మంచిగా ఉండటం ఎలాగో తెలుసు అయినా అలా ఉండలేని ఏదో బలహీనత. అందుకే సజ్జన సాంగత్యంలో ఉండమంటారు. సజ్జనుల కథలు వినమంటారు కదూ! అటువంటి ఓ సజ్జనుడు నిష్కామయోగి కీర్తి శేషులు శ్రీపులగుర్త వెంకట రామారావుగారి గురించి కొన్ని మంచి విషయాలు ముచ్చటించుకుందాం.

10-10-1902 న ఓ సంపన్న కుటుంబంలో కోలంక గ్రామంలో జన్మించారు శ్రీ రామారావుగారు. రామారావుగారి తండ్రి గొంతెత్తి శ్రావ్యంగా భాగవత శ్లోకాలను ఆలపిస్తుంటే ఎక్కడి పనులు అక్కడ వదిలి ఆయన వద్ద గుమిగూడేవారట జనం. అలా భాగవతాన్ని పఠించి సోధించి భవబంధాలపై విరక్తి కలిగి రామారావుగారు చిన్న తనంలోనే తండ్రిగారి ఇంటినుండి వెళ్ళిపోయారట. చదువుకొనసాగిస్తూ కుటుంబ విషయాలుకూడా సమర్థవంతంగా చూసుకొనేవారుట రామారావుగారు. వీరుకూడా తమ తండ్రిగారివలే పురాణపఠనం గావిస్తూ తన చుట్టూ ఉన్న మిత్రులతో పద్యాలతో సంభాషించేవారుట. అలా ఆసువుగా అనేక వందల పద్యాలు చెప్పేవారట. రామారావుగారికి ముందు వారి వంశంలో కవితా ప్రవేశం కలిగినవారు ఎవరూ లేరు. రామారావుకు కవిత్వం పూర్వ జన్మ సంస్కార విశేషం వలన కలిగిందని మధునా పంతుల సత్యనారాయణ శాస్త్రి గారి తండ్రి అనేవారుట. శతావధాని, బహుగ్రంథకర్త రామారావుగారిది ఓ ఓః ప్రచురణ ప్రబంద పద్ధతి అని మధునా పంతులవారు అన్నారు. రామారావుగారు మొదట కోలంక గ్రామానికి మాత్రమే పరిమితమైన కవి. తనకవితా వ్యాసంగాన్ని గ్రామస్తులతో సరదాగా స్నేహ సంభాషణలతో కావించేవారు.

దంతులూరి వీరవెంకట సత్యనారాయణ రాజుగారు కోలంక గ్రామానికి మునసబుగా ఉండేవారు. ఈ రాజుగారు, రామారావుగారు సోదరభావంతో మెలగడమే కాకుండా ఎన్నో

సుబ్బాయమ్మగారు కులమత విచక్షణ చూపకుండా ఎంతో మంది విద్యార్థులకి తన ఇంట వండి వడ్డించేవారట. శ్రీరామారావుగారు సత్కార్యాలు, దాన ధర్మాలు వెయ్యికి మిక్కిలిగా చేసి ఉన్న ఆస్తిని అంతా హరించివేశారట. అటువంటి స్థితిలో కూడా తనకున్న కొద్ది పాటి భూమిని కూడా స్కూల్‌ను ఏర్పరచడానికి దానం చేసి స్కూల్ నిర్మాణం కోసం చందాలకై ఊరూరా తిరిగేవారుట. ఆయన పట్ల గౌరవం ఆయన వాక్పటిమకు, గంభీర ఉపన్యాసాలకు ఆకర్షితులై అనేక మంది విరాళాలు ఇచ్చేవారుట. అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో లోకల్ బోర్డు మంత్రిగా ఉన్న కల్లూరి చంద్రమౌళిగారిని కోలంక రావించి వారి మీద ఆశువుగా పద్యాలు చదివారుట. కల్లూరి చంద్రమౌళిగారు ఆనందం పట్టలేక కానుకగా పులగుర్త వెంకటరామారావు ఉన్నత పాఠశాల పేరుమీద ముప్పదివేల రూపాయల గ్రాంటునిచ్చి స్కూల్‌కు గుర్తింపు నిచ్చారుట. ఇలా తన జీవితమంతా ఇతర కవులను, కళాకారులను సత్కరించడానికి, ఊరికి ఉపయోగకరమైన పనులు నిర్వహించడానికి ధారపోసిన ధన్యజీవి నిష్కామ యోగి శ్రీ రామారావుగారు. తన ఆస్తినంతా హారతి కర్పూరంలా హరించుకుపోయినా ఇది లేదు అది లేదు అన్న తలంపు రానీయక, స్కూల్ అభివృద్ధికి తన యావత్తు శక్తిని ధారపోసారాయన. 1951 నుండి పులగుర్త వెంకట రామారావుగారి పేరుగా ఆ స్కూల్ నిర్వహించబడినంత కాలము ఆ స్కూల్‌కి ఆయనే కరస్పాండెంట్‌గా కొనసాగారు. స్కూల్ అభివృద్ధికి మరికొంత భూ వసతి అవసరమైనప్పుడు తన బాల్య మిత్రుడైన వెంకటరాయప రాజు అయన బంధువులైన తుని రాజావారు ఆరు ఎకరాల భూమినిస్తానంటే తనకున్న యావదాస్తి, శక్తి సామర్థ్యాలు అన్నీ స్కూల్‌కి ధారపోసి స్కూల్ పేరును తన బాల్య మిత్రుడైన దంతులూరి వెంకటరాయపరాజా స్కూల్‌గా మార్చడానికి సమ్మతించి స్నేహ ధర్మాన్ని గౌరవించిన మహా మనీషి.

ఇంత చేసి ఏ మంచి కార్యక్రమం జరిగినా తాను కేవలం నిమిత్తమాత్రుడనని మాత్రమే చెబుతూ తన ఉపాధ్యాయ వృత్తిని నిర్వహించడానికి రాజమహేంద్రి వెళ్ళిన నిష్కామ యోగి శ్రీరామారావుగారు. కేవలం ప్రజాప్రతినిధులై నియోజకవర్గ నిధుల నుండి ప్రభుత్వ సొమ్మును వెచ్చించి అందులో పర్సంటేజీలు పొంది తమ పేరు పెట్టాలని పట్టుపట్టి ప్రభుత్వ భవంతులకు తమ పేరు పెట్టించుకుంటున్న నేటి ప్రజాప్రతినిధులు యావ దాస్తిని ప్రజా సంక్షేమం కోసం వెచ్చించి తన మిత్రుడి పేరు పాఠశాలకి పెట్టమని కోరిన శ్రీ రామారావుగారి లాంటి వారిని చూసి స్ఫూర్తి పొందితే బావుంటుందికదూ !

**- వక్కలంక రామకృష్ణ**

ఎల్.ఐ.సి. డెవలప్‌మెంట్ ఆఫీసర్, సెల్ : 94410 11668.